క్లుప్తంగా

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



సెపక్‌తక్రా, కబడ్డీ పోటీల్లోలో రాణించిన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

ఆదోని సెంట్రల్: కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఈ నెల 4న జరిగిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌లో ఆదోని ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారని కళాశాల చైర్మెన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాదీనం రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీమోహన్ తెలిపార. బుధవారం ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఫుట్‌బాల్, సెపక్ తక్రా, కబడ్డీ పోటీల్లో హ్యాట్రిక్ విజయాలను సాధించారన్నారు. ఫిజికల్ డైరెక్టరు ఎర్రిస్వామి, కంబిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, పాల్గొన్నారు.

అనధికారిక లేఅవుట్ల పరిశీలన



మాట్లాడుతున్న కుడా వైస్ చైర్మన్ ఎస్.ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి

ఆదోనిరూరల్: మండలంలోని మండిగిరి, గోనబావి గ్రామ పంచాయతీల్లో అక్రమంగా వెలసిన లే అవుట్లను బుధవారం సాయంత్రం కుడా వైస్ చైర్మన్ ఎస్.ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి పరిశీలించారు. జేసీబీలతో తొలగించేందుకు ప్రయత్నించగా వాటి యజమానులు అక్కడికి చేరుకొని ఆయనతో చర్చించారు. లే అవుట్లను తొలగించవద్దని, కొంత సమయం కావాలని వారు విన్నవించారు. ఆయన మాట్లాడుతూ కొంత సమయం ఇస్తామని, ఈ లోపు అనుమతుల తీసుకోవాలని సూచించారు. నిబంధనలను పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ప్రభుత్వచర్యలు భేష్



మంత్రాలయం వద్ద ధాన్యంపై పట్టలు కప్పుకుంటున్న రైతులు

మంత్రాలయం : మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం రైతులను అప్రమత్తం చేసింది. తుఫాన్ దరి చేరకముందే మేల్కొల్పడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తుంగభద్ర నదీ తీరం వెంట దాదాపు 8 వేల ఎకరాలకుపైగా వరి పంట సాగైంది. కోత దశలో తుఫాన్ రావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ప్రభావం అంతంత మాత్రంగా ఉన్న ప్రాంతాల్లోనూ అధికారులు, వలంటీర్లు రైతులను అప్రమత్తం చేశారు. దీంతో నియోజకవర్గంలోని తీరప్రాంత వరి రైతులు కళ్లాల్లో దిగుబడి తడవకుండా టార్పాలిన్లు సిద్ధం చేసుకున్నారు. సోమవారం రాత్రి కురిసిన తుంపర్లకు సైతం ధాన్యం నానకుండా రైతులు జాగ్రత్త పడ్డారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులతో డిప్యూటీ ఈఓ వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు

ఆదోని సెంట్రల్: జాతీయస్థాయి కబడ్డీపోటీలకు హనుమేష్ అనే విద్యార్థి ఎంపికయ్యాడని పెద్దహరివాణం పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రామకృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయుడు జి. రామన్న తెలిపారు. బుధవారం పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను డిప్యూటీ ఈఓ జి. వెంకటరమణారెడ్డి అభినందించారు. గత నెల 18వ తేదీన వైఎస్సార్ కడప జిల్లా చిట్వేలులో జరిగిన అండర్–14 విభాగం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో బంగారు పతకం సాధించాడని, జనవరిలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో రాష్ట్రం తరపున హనుమేష్ ప్రాతినిధ్యం వహించనున్నాడని చెప్పారు. అనంతరం రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నాల్గవ స్థానంలో నిలిచిన విద్యార్థిని సుమలతను, ఖోఖో పోటీల్లో మూడవ స్థానం సాధించిన జగదీష్, అథ్లెటిక్స్‌లో గెలుపొందిన గర్జమ్మను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ తప్పనిసరి

హాలహర్వి: మండలంలో రబీ సీజన్‌లో పంటలను సాగుచేసిన రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని ఏఓ శివశంకర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని బలగోట, బిలేహాల్, నిట్రవట్టి రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పంట నమోదు వివరాలపై ఆరా తీశారు. అనంతరం గ్రామాల్లో సాగుచేసిన జొన్న, పప్పుశనగ పంటలను పరిశీలించారు. ఈ క్రాప్ బుకింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని సిబ్బందిని ఆదేశించారు.

సంక్షేమ పాలనతో జగనన్నకు ప్రత్యేక గుర్తింపు

మంత్రాలయం: సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సచివాలయం –3లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు వై.ప్రదీప్ కుమార్‌రెడ్డితో కలిసి ఇంటింటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నవరత్నాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. సచివాలయం పరిధిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించామని, జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పనులు జరుగుతున్నాయని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భీమారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, ఎంపీడీఓ మణిమంజరి, ఏపీఎం జయశ్రీ, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు మల్లికార్జున, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, ఎంపీటీసీ వెంకటేష్‌శెట్టి, సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు, నాయకులు శివకుమార్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



మంత్రాలయంలో మహిళలకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరు..

మంత్రాలయం : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కౌతాళం మండల కేంద్రంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ, జెండావిష్కరణ చేపట్టారు. స్థానిక రాజానగర్ క్యాంపు నుంచి 4 కి.మీ. మేర భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా అధికారంలోకి రావడం కలేనన్నారు. ప్రజల ఆశీస్సులతో మరోమారు జగనన్న సీఎం కావడం ఖాయమన్నారు. పార్టీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, నాయకులు వీరసేనారెడ్డి, కృష్ణంరాజు, ఏకాంబరరెడ్డి, సర్పంచు పాల్‌దినకర్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

జయప్రదం చేయండి

ఆదోనిరూరల్: ఈనెల 18, 19వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే ఏపీ రైతు సంఘం 15వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మిరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.అజయ్‌బాబు, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని విరుపాపురం గ్రామంలో రైతుల సభ్యత్వ నమోదు చేపట్టారు. నాయకులు చిన్న నరసప్ప, మదిరె ఎల్లప్ప పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆదోనిరూరల్: అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ కోరారు. బుధవారం ముందుగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ డిమాండ్‌లు నెరవేరకపోవడంతో ఈనెల 8వ తేదీన సమ్మెలోకి వెళ్తున్నామని చెప్పారు.

గడప గడపలో సంక్షేమ వెలుగులు

కౌతాళం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందడంతో ఆయా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని కాచపురం సర్పంచ్, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సతిమణి వై.జయమ్మ పేర్కొన్నారు. కార్యక్రమం మండల కేంద్రంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ముందుగా ఖాదర్‌లింగ స్వామి దర్గాలో ప్రత్యేక ఫాతెహాల అనంతరం గ్రామంలో పర్యటించారు. మండల అధ్యక్షుడు ప్రహ్లాదచారి,సర్పంచ్ పాల్‌దినకర్‌తో కలిసి గ్రామస్తులకు అందిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించారు. గ్రామంలోని కురవ, ఉప్పర, అత్తార్, మంచాల వీధుల్లో పర్యటించి నవరత్నాల ఫలాలు తెలియజేశారు. గ్రామస్తులు ప్రస్తావించిన పలు సమస్యలను విని పరిష్కరించాలని అధికారులను కోరారు. ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అమోఘమన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పథకాలు అందజేయడ అద్భుతమని, కేవలం అర్హతే ఆధారంగా అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డి, అబ్దుల్‌సమద్, వెంకటరామరాజు, భీమేష్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, సచివాలయాల కన్వీనర్ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ అవతారం, పీఎంసీ చైర్మన్ వడ్డెరాము, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, ఎంపీడీఓ సుబ్బారాజు, కార్యదర్శులు చెన్నయ్య, ఆంజనేయులు, యోగేశ్వరరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న జయమ్మ

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకుందాం

ఆదోనిటౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 67వ వర్ధంతిని నియోజకవర్గంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని పాత బస్టాండు సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి దళిత సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎస్కేడీ కాలనీ, జీరో రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పార్టీ పట్టణాధ్యక్షుడు దేవా, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్‌లు మంజుల, రేణుక, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు సింహం నాగేంద్ర, సురేష్, బాషా, శ్రీలక్ష్మి, తిమ్మప్ప, ఈరన్న, దాసు, అంజి, వై.పి.గంగాధర్, చిన్నా, వేణు పాల్గొన్నారు.

కోసిగి: అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుచుకుందామని కోసిగి వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు మురళీ మోహన్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక నాడుగేని వీధిలో ఎంఆర్‌పీఎస్ నాయకులు నివాళులర్పించారు.

కౌతాళం: మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో అంబేడ్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. కౌతాళంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపురంలో జైభీమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముస్లిం యువకులు పాల్గొన్నారు. కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, రంగప్ప, జైపాల్, సురేష్, వీరేష్ పాల్గొన్నారు.

ఆదోనిరూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆదోనిలోని అంబేడ్కర్ భవనలోనూ, అలాగే ఆదోని శ్రీనివాసభవన్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లుపోతుల సురేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జైభీమ్ సాయిరామ్, మాల మహానాడు ఆదోని మండలాధ్యక్షుడు దాసరి నరేష్ కుమార్, మాల మహానాడు జిల్లా అడ్వెంచర్ కేశవ్ మాస్టర్, ఆదోని టౌన్ ప్రెసిడెంట్ బొబ్బిలి వీరేష్, కుమార్, నీలకంఠప్ప, ఈరన్న, హుసేన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో అడ్వకేట్ నెట్టికంటయ్య, నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.జగన్ నివాళులర్పించారు.



అంబేడ్కర్ చిత్రపటానికి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంపిక

ఆదోనిఅర్బన్: బీజేపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన ఆదూరి విజయ్‌కృష్ణను నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు నీలంత బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

పోషకాహార కిట్ల పంపిణీ

ఆదోనిటౌన్: ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఆర్డీపీసీ సెంటర్‌లో డాక్టర్ షేకున్‌భాను, హెల్త్ సూపర్‌వైజర్ బాబురాజు ఆధ్వర్యంలో దాత నిరంజన్ సహకారంతో పది మంది క్షయ వ్యాధిగ్రస్తులకు బుధవారం పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మారు మాట్లాడుతూ.. ఆరోగ్య సూత్రాలను పాటించడంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఆరోగ్య సిబ్బంది స్వరూప్‌రాజ్‌కుమార్, లలితమ్మ, సుబ్బమ్మబాయి, రామయ్య, ముకుందబాబు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి

కోసిగి: మండల కేంద్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి. మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 3వ వార్డులోని కాశమ్మ గడ్డ కాలనీ, కడపాళెం ఎస్సీకాలనీలో పంచాయతీ నిధులు రూ.3లక్షలతో తాగునీటి పైప్‌లైన్ వేసి ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేశారు. బుధవారం సర్పంచ్ అయ్యమ్మతో కలిసి కుళాయిలను ప్రారంభించారు. ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, మంగమ్మ, నాడుగేని నాగరాజు, మాణిక్యరాజు, కోసిగయ్య, బుళ్లి నరసింహులు, హాజీ ఉస్మాన్, బండ్ల గోవిందు, సోఫి, ఎరుకల లక్ష్మన్న పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిరూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్నాలు అందుతున్నాయా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగే.. సమస్యలేవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వివిధ పథకాల కింద ప్రతి ఇంటికి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూరిందని, ఇంతాల సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూర్చిన పరిస్థితి లేదన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయ నిధుల ద్వారా రూ.40 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. పంచాయతీ నిధుల రూ.18 లక్షలతో సీసీ రోడ్లు వేయించామని, జలజీవన్ యోజన పథకం ద్వారా తాగునీటి పైపులైన్ వేయాలని ఆదేశించారు. కొత్త 30 విద్యుత్ స్తంభాలు, కొత్త లైట్లు వేయాలని చెప్పారు. రూ.18 లక్షలతో రైతు భరోసా, రూ.22 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని అక్కడేనున్న అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ గీతావాణి, ఆర్‌ఐ జయరామిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు రమేష్, సర్పంచ్ సరళమ్మ, పురుషోత్తం, విద్యుత్‌శాఖ అధికారి చెన్నయ్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ దేవిశెట్టి మంజుల, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీలక్ష్మి, మండలాధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి, వైసీపీ జనరల్ సెక్రటరీ నరసింహమూర్తి, నాయకులు రామలింగేశ్వరయాదవ్, పంపన్నగౌడ్, రామాంజనేయులు, గిరి, అక్బర్, మల్లయ్య, లక్ష్మన్న, భాస్కర్, సోమ్యరెడ్డి, శంకర్, చిన్నఈరన్న పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఆదోనిరూరల్: మండలంలోని చాగి గ్రామం వద్ద మంగళవారం సాయంత్రం రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడని ఇస్వీ ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన హరిజన రాజు (35) బైకుపై ఆదోనికి వెళ్తుండగా కర్ణాటక జిల్లా దావణగేరకు చెందిన శివకుమార్ బైకుపై మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి వారిని దర్శనం చేసుకొని వెళ్తుండగా చాగి బస్టాప్ వద్ద బైకులు ఢీకొన్నాయి. దీంతో రాజుకు తీవ్ర గాయాలవగా వెంటనే ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం చికిత్స నుంచి కోలుకోలేక మృతి చెందాడని ఎస్‌ఐ చెప్పారు. మృతుడి తండ్రి హరిజన ఈరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

భూ రీసర్వేతో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు

కౌతాళం: భూముల రీ సర్వేతో రాష్ట్రానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా భూ రీసర్వే చేయడంతో మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ల్యాండ్ సీలింగ్ పట్టాలకు స్వేచ్ఛా సంపూర్ణ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరయ్యారు ముందుగా గ్రామ శివారు నుంచి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ చేపట్టారు. వైఎస్సార్ సర్కిల్ వరకు చేరుకొని అక్కడ రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ అమరేష్, కౌతాళం సింగల్ విండో అధ్యక్షుడు దాట్ల కృష్ణంరాజు, మాజీ అధ్యక్షుడు వీరసేనరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రహ్లాదాచారిలతో కలిసి లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని కొనియాడారు. మండలంలో 141 మంది లబ్ధిదారులైన రైతులకు 196 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలను పంపిణీ చేశామన్నారు. అలాగే పదేళ్ల క్రితం మండలంలో 90ఎకరాలకు సంబంధించి 75 మంది రైతులకు పట్టాలు అందినప్పటికీ శాశ్వత భూహక్కు లేనందున వారికి కూడా శాశ్వత భూహక్కు పత్రాలను అందజేశారు. సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కోఆప్షన్ మెంబర్ మహబూబ్‌సాబ్, మాజీ సర్పంచ్ అవతారం, ఉప్పరహాల్ నాయకుడు ఏకాంబర్‌రెడ్డి, నదిచాగి రామన్నగౌడ్, హాల్వి చెన్నప్పధని, కుంబళనూరు అనిల్‌కుమార్, ఎంపీడీఓ సుబ్బారాజు పాల్గొన్నారు.



పట్టాల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సబ్ కలెక్టర్

శ్రీమఠంలో ప్రముఖులు



శ్రీమఠం ప్రాంగణంలో భారత అటార్నీ జనరల్ వెంకటరమణి

మంత్రాలయం : రాఘవేంద్రస్వామి దర్శనార్థం పలువురు న్యాయమూర్తులు బుధవారం మంత్రాలయం విచ్చేశారు. భారత అటార్నీ జనరల్ వెంకటరమణి, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు శ్రీషానంద, దినేష్‌కుమార్ వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మకు అర్చనలు చేసుకుని హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్‌రాజు బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రదక్షిణలు చేస్తున్న న్యాయమూర్తి శ్రీషానంద



మంచాలమ్మను దర్శించుకుంటున్న న్యాయమూర్తి దినేష్‌కుమార్

జనం మెచ్చిన నేత జగనన్న



అరుంజ్యోతినగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు



మాట్లాడుతున్న దేవా



వలంటీర్లకు కిట్లు అందజేస్తున్న మురళీమోహన్ రెడ్డి

ఆదోనిటౌన్: ప్రజలు మెచ్చిన నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా అన్నారు. బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణంలోని 8వవార్డు అరుంజ్యోతినగర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ, భారీ ప్రదర్శన, అభివృద్ధి ఫలాల డిస్‌ప్లే బోర్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవా, బోయ శాంత మాట్లాడారు. కోట్లాది మంది ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎంగా కొనసాగాల్సిన ఆవశ్యతను వివరించారు. ఇందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, కార్యకర్తలు, నాయకులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్‌లు పోలకల్ రేణుక, మంజుల, నాయకులు నాగరాజ్, బాబు, తారనాథ్, యల్లప్ప, ప్రసాద్, చిన్నా, నల్లారెడ్డి పాల్గొన్నారు.

కోసిగి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతోనే పేదలు అభివృద్ధి చెందారని జేసీఎస్ మండల కన్వీనర్ పి. మురళీమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో సచివాలయ కన్వీనర్ల, గృహసారథులతో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెట్టన గౌడ, గ్రామ సర్పంచ్ జేకె నరసమ్మ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కార్యాలయంలో సంక్షేమాభివృద్ధిని తెలియజేసే డిస్ ప్లే బోర్డును ప్రారంభించారు. అనంతరం వలంటీర్లు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, ఉరుకుంద ట్రస్ట్‌బోర్డు మెంబర్లు మల్లికార్జున గౌడ, బుళ్లి నరసింహులు, నాయకులు జేకే మల్లయ్య,ముక్రయ్య, వెంకటేస్.జాంబవంతు, రుద్ర, పురుషోత్తం పాల్గొన్నారు.

మంత్రాలయం : మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం చేపట్టారు. మండల కన్వీనర్ భీమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంక్షేమ, ప్రగతి బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం హయాంలో గ్రామానికి చేకూరిన లబ్ధిని గ్రామస్తులకు వివరించాలని వలంటీర్లు, గృహసారథులకు సూచించారు. సర్పంచు ముక్కరన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోనిఅర్బన్: సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి జగనన్న కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంతమ్మ, జేసీఎస్ టౌన్ కన్వీనర్ వెల్లాల మధుసూదనశర్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ మజార్‌అమ్మద్ పేర్కొన్నారు. పట్టణంలోని 23వ వార్డు ఇన్‌చార్జ్ మాధవరెడ్డి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం న్విహించారు. నాయకులు వీరభద్రారెడ్డి, వెంకప్ప, రఘు, మస్తాన్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికే పథకాల అమలు

ఆదోనిరూరల్: గ్రామాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి నాగరాజుగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్, ఆదోని పట్టణ ఉపాధ్యక్షుడు దేవేంద్రకుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని బసరకోడూరు, గోనబావి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే వికసిత్ భారత సంకల్పయాత్ర 2వ రోజు పర్యటించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. సర్పంచ్ రామకోటిరెడ్డి, ఈఓపీఆర్డీ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కుంగిన ఎస్ఎస్ ట్యాంకు కట్ట

ఆలూరు: హొళగుందలో ఎస్ఎస్ ట్యాంకు కట్టకు బీటలు ఏర్పడి కుంగిపోయింది. దీంతో వివిధ గ్రామాలకు తాగునీటి సరఫరాను బుధవారం తాత్కాలికంగా నిలిపేశారు. దీంతో మండలంలోని ఐదు గ్రామాల ప్రజల తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్య హుటాహుటిన ఎస్ఎస్ ట్యాంకు వద్దకు చేరుకుని కుంగిన కట్టను పరిశీలించారు. కట్టపై ఉన్న మట్టి లూజు కావడంతోనే పగుళ్లు వచ్చాయని రెండు, మూడు రోజుల్లోగా మరమ్మతులు చేసి నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.